# ఓటు హక్కును వినియోగించుకోవాలి

• **జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి**



మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 16: ఓటుహక్కు ఉన్న వారంతా ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో పాల్గొని ఓటు వేయాలని జడ్పీ సీఈవో, స్వీప్ జిల్లా నోడల్ అధికారి ఎన్. ప్రేమ్‌కరణ్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని మినా మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఓటు హక్కు చైతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత ముఖ్యపాత్ర పోషించాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని మాట్లాడుతూ యువత వారి ఓటు మక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటర్లను చైతన్య పర్చాలని సూచించారు. ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా మెరుగైన పాలన అందించే వారిని ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల అక్రమాలను అడ్డుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన సీవిజిల్ మొబైల్ యాప్‌తో పాటు ఇతర యాప్‌లను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, కళాశాల చైర్మన్ మహమూద్‌అలీ, స్వీప్ జిల్లా సమన్వయ కర్త అరుణ్‌కుమార్, డీపీఓ ప్రతాప్‌నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ వాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 2 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు గడువు : డీఈఓ

రామగిరి, నవంబర్ 16: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు – 2024కు వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు గడువును డిసెంబర్ 2 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పెంచినట్లు డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా రూ. 50 అపరాధ రుసుంతో డిసెంబర్ 12వరకు, రూ. 200 అపరాధ రుసుంతో డిసెంబర్ 21వరకు, రూ.500 అపరాధ రుసుంతో జనవరి 1వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. నిర్ణీత ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తే ఆ పాఠశాలలపై శాఖ పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.


## యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది : **27 నవంబర్ 2023**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ ఖాతా నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | నల్గొండ | మహ్మద్ ఖలీల్ | XXXXXXXXXX4646 | 108813 | 25 ఆగస్టు 23 | 30.100 | 27.990 |
| 2 | మిర్యాలగూడ | బడావతు సతీష్ | XXXXXXXXXX6274 | 87233 | 29 సెప్టెంబర్ 23 | 26.300 | 24.200 |
| 3 | నకిరేకల్ TG | వేముల గోపి | XXXXXXXXXX0746 | 46617.81 | 30 మే 23 | 12.100 | 12.050 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**


## నేటి నుంచి ఎంజీయూలో వాలీబాల్ పోటీలు

రామగిరి, నవంబర్ 16: నల్లగొండ ఎంజీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే ఐసీటీ పోటీల్లో భాగంగా ఈనెల 17, 18న పురుషుల, మహిళల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద యం 9గంటల వరకు ఎంజీయూ స్పోర్ట్స్ బ్లాక్‌లో విద్యార్థులు రిపోర్టు చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి తనయుడి ప్రచారం


చిట్యాల 10వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి తనయుడు

చిట్యాల : నిరంతరం ప్రజలతోనే గడిపే తన తండ్రి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు చిరుమర్తి మనోజ్ గురువారం చిట్యాలలోని 10వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని, చిట్యాల మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేశాడని వివరించారు. కార్యక్రమంలో సిలివేరు శేఖర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి నర్సింహ, జయారపు శివప్రసాద్, గండమల్ల శంకర్ పాల్గొన్నారు. 9వ వార్డులో జరిగిన ప్రచారంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కల్లెం నరేందర్, 12వ వార్డులో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు కూనూరు సంజయ్ దాసు, జోగు అశోక్, కొల్లోజు శ్రీనివాసు, ఏనుగు నర్సిరెడ్డి పాల్గొన్నారు. 11వ వార్డులో గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

### చిరుమర్తికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

కేతేపల్లి : మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీతిరుగుతు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గోలి మంజుల, వేణు, మాధవరెడ్డి, ఉపసర్పంచ్ పెరిక ప్రభాకర్ పాల్గొన్నారు.


కేతేపల్లి : కొండకిందిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ గోలి మంజుల, బీఆర్ఎస్ నాయకులు


FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Bagath Kumar Nomula**
**Plot No.33&34, New Sai Brundhavan Colony, Ibrahimpet, Haliya, Nalgonda Dist.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**
Name of Election : **GENERAL ELECTION TSLA-2023**
Name of the Constituency : **87-NAGARJUNA SAGAR ASSEMBLY CONSTITUENCY**

1. **Bagath Kumar Nomula** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JFCM Court Nidamanoor, Nalgonda District (transferred - information not available) | CC No. 181/2023 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physical distance during by election-2021 campaign |
| 2. | JFCM Court Nidamanoor, Nalgonda District (transferred - information not available) | C.C. No. 183 of 2023 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physicaldistance during by election-2021 campaign |
| 3. | JFCM Court, Nidmanoor, Nalgonda District (transferred - information not available) | CC No. 74 of 2022 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physical distance during by election-2021 campaign |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & dates of orders | Description of office (s) and Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd/- **BAGATH KUMAR NOMULA**
87-Nagarjuna Sagar